క్లుప్తంగా

రక్షక కవచాల పంపిణీ


కిట్‌లతో గీత కార్మికులు

అశ్వారావుపేట: గీతకార్మికులకు పభుత్వం నుంచి మంజూరు చేసిన కాటమయ్య ర క్షక కవచాలను స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయ ణ బుధవారం అశ్వారావుపేటలో పంపిణీ చేశారు. అశ్వారావుపేట, దమ్మపేట మండ లాలకు చెందిన గీతకార్మికులకు ఈ కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తోపాటు అశ్వారావుపేట ఎక్సైజ్ సీఐ రాజశేఖ ర్, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

అశ్వారావుపేటరూరల్: మండలంలోని గుమ్మ డవల్లి, ఆసుపాక గ్రామాల్లో నెలకొన్న తాగు నీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుం టున్నట్లు స్థానిక మిషన్ భగీరథ(ఇంట్రా) డీఈఈ ఎస్‌డీ సలీం తెలిపారు. బుధవారం ఆయా గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆదేశాల మేరకు కొత్తగా బోరు పాయింట్‌లను జియాలజిస్టు యాదగిరి రెడ్డి ఆధ్వర్యంలో గుర్తించి, మార్కింగ్‌లు ఇచ్చారు. ఈ సందర్భంగా డీఈఈ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే కోటా కింద నిధులు కేటాయిస్తారని, ఆ నిధులతో రెండు గ్రామాల్లో బోర్లు, విద్యుత్ మోటార్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

క్రీడాకారిణికి అభినందన

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణానికి చెం దిన క్రీడాకారిణి ఎస్‌కె.అఫ్రీన్ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం సాధించిన సందర్భంగా జిల్లా పవర్ లిఫ్టింగ్, బాడీ బిల్డిం గ్ అసోసియేషన్ల అధ్యక్షుడు భోగాల శ్రీనివాస రెడ్డి, తంతరపల్లి వసంతరావులు బుధవారం సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న మస్తాన్ కుమార్తె ఆఫ్రీన్ విద్యాతో పాటు క్రీడాల్లో రాణించించడం అభినంద నీయం అన్నారు. రామిరెడ్డి, శివరామకృష్ణ ప్రసాద్, వెంకటకృష్ణ, మస్తాన్ పాల్గొన్నారు.

‘సింగరేణి విందులను వ్యతిరేకిస్తున్నాం..’

మణుగూరురూరల్: సింగరేణి వ్యాప్తంగా సింగ రేణి నిధులతో కార్మికులకు యాజమాన్యం ఇవ్వాలి అనుకుంటున్న విందులను వ్యతిరేకి స్తున్నామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) మణుగూరు బ్రాం చి కార్యదర్శి వల్లూరి వెంకటరత్నం అన్నారు. బుధవారం సీఐటీయూ కార్యాలయంలో టీవీ వి.ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి సొమ్ముతో స్థానిక నాయకుల జోక్యంతో నిర్వహించే విం దులను వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. సమా వేశంలో లక్ష్మణరావు, రామ్మూర్తి, నందం ఈశ్వ ర్‌రావు, లక్ష్మణరావు, బొల్లం రాజు, ప్రభాకర్ రావు, బుచ్చిరెడ్డి, భిక్షపతి, సుమన్, శ్రీకాంత్, రాజకుమార్, రామకృష్ణ, శ్రీనివాస్ ఉన్నారు.

దాడులు ఆపాలి

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణంలోని దమ్మక్క కాలనీ ప్రజలపై దాడులు ఆపి, రామయ్య భూముల వివరాలను ఆలయ అధికారులు బహిరంగంగా ప్రకటించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ డివిజన్ నాయకు లు మునిగల శివ ప్రశాంత్, దాసరి సాయి డిమాండ్ చేశారు. ఆలయ అధికారుల దాడుల బాధితులను పార్టీ నాయకులు బుధవారం పరామర్శించి మాట్లాడారు. దమ్మక్క కాలనీలో గిరిజన ప్రజలు గత రెండు దశబ్దాలుగా నివాస గృహాలు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారని, వారిపై దాడులు చేయడంతో పాటు కేసులు పెట్టడం సరైన పద్ధతి కాదన్నారు. మడివి మల్లయ్య, అంజలి, నరసింహారావు, చిట్టెమ్మ, దుర్గ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాళులు

దమ్మపేట: అనారోగ్యంతో మృతి చెందిన వారి భౌతిక కాయాలకు స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బుధవారం పూలమాలతో నివాళులర్పించారు. మండలంలోని తాటిసు బ్బన్నగూడెం గ్రామంలో తాటి సూరిబాబు అనారోగ్యం కారణంగా మృతి చెందగా, ఆయన భౌతిక కాయానికి పూలమాలతో నివాళులర్పించారు. మొద్దులగూడెం గ్రామం లో కాంగ్రెస్ నాయకులు దొడ్డా శేషగిరిరావు అనారోగ్యంతో మృతి చెందగా.. భౌతిక కాయా నికి పూలమాలతో నివాళులర్పించారు.

వేతనాలు చెల్లించాలి

గుండాల: గ్రామపంచాయతీ కార్మికులకు దస రా పండుగ సందర్భంగా వేతనాలను వెంటనే చెల్లించాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తవుడిశెట్టి నాగ రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులతో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దసరా దగ్గర పడుతున్నప్పటికీ నేటికీ వేతనాలు పడలే దని, మంత్రులు భట్టి, సీతక్క చొరవ తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నిట్ట అనిల్. విజయ రాజు, బాటయ్య, చీమల సమ్మయ్య, రామనాథం, నారాయణ, చంద్రం, నాగేశ్వరరావు, రామారావు, ఆదినారాయణ, భోజ రావు, రవీందర్ పాల్గొన్నారు.

పాదచారికి దారేది..?

- ఫుట్‌పాత్‌లపై యథేచ్ఛగా వెలుస్తున్న దుకాణాలు
- నడిచే వీలు లేకుండా ఆక్రమణ
- రాంగ్ పార్కింగ్‌తో ట్రాఫిక్ సమస్యలు


చర్ల రోడ్డులో ఫుట్‌పాత్‌ను ఆక్రమించిన ఓ బడ్డీ దుకాణం..

భద్రాచలంఅర్బన్: దక్షిణ అయోధ్యగా పేరుగాం చిన భద్రాచలం పట్టణం ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతోంది. ఈ నేపథ్యంలో పట్టణానికి వివిధ పనుల నిమిత్తం 4 రాష్ట్రాల ప్రజలు వస్తుంటారు. అయితే భద్రాచలం పట్టణంలో ఫుట్‌పాత్‌ల మీద ఆక్రమణల జోరు కొనసాగడంతో పనుల నిమిత్తం వస్తున్న ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. పాదచారులు రోడ్ల మీదే నడవాల్సి వస్తోంది. దీనికి తోడు వాహనదారులు రాంగ్‌పార్కింగ్ చేయడంతో సమస్య మరింత జటిలంగా మారింది.

ఆక్రమణల్లో కాలిబాటలు..

పట్టణంలోని చర్ల రోడ్డు, అంబేడ్కర్ సెంటర్, యూబీ రోడ్డు, కూనవరం రోడ్డు, ఫారెస్ట్ ఆఫీస్, బ్రిడ్జి సెంటర్ తదితర ప్రాంతాల్లోని ఫుట్‌పాత్‌లపై పలు దుకాణాల వెలిశాయి. ఇక్కడి కాలిబాటలపై కోకొల్లలుగా చిరువ్యాపార దుకాణాలు వెలుస్తు న్నాయి. వ్యాపార బోర్డులు సామగ్రిని కూడా ఫుట్ పాత్‌ల మీదే అడ్డంగా ఉంచడంతో పాదచారులు నడిచేందుకు దారి లేకుండా పోయింది. ఈ కారణం గా రోడ్ల మీద ట్రాఫిక్ జామ్ అవుతోంది. దీనికి తోడు పట్టణంలోని ప్రధాన కూడళ్లలో దుకాణాలకు సెల్లార్లు లేని కారణంగా రోడ్ల మీదే కార్లు, ద్విచక్ర వాహనాలను పార్క్ చేస్తున్నారు. దీంతో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. అంబేడ్కర్ సెంటర్, యూబి రోడ్డు, మసీద్ సెంటర్, బ్యాంక్ రోడ్డులో ఈ సమస్య కనబడుతోంది.

స్థల ఆక్రమణకు ఎత్తులు..

తొలుత తాత్కాలికంగా గుడిసెలు వేసుకొని అక్కడ వ్యాపారాలు సాగించడం.. ఆపై రేకుల షెడ్లు వేసు కోవడం కనిపిస్తోంది. వీటికి గ్రామ అధికారులకు పన్నులు కట్టుకుంటూ వస్తున్నారు. ఆపై ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ నేతలను పటుకుని డీల్ సెట్ చేసుకుంటున్నారు. వారి అండతో పక్కా నిర్మా ణాలకు చేపడుతున్నారు. తదుపరి కార్యాచరణలో భాగంగా వివిధ శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఈలోగా అదే స్థలాల్లో దుకాణాలు పెట్టుకుంటున్నారు.

చర్యలు ఫలించేనా?

స్థలాల ఆక్రమణలను అరికట్టేందుకు భద్రాచలం పంచాయతీ అధికారులు చర్యలు తీసుకుంటు న్నారు. ఇందులోభాగంగా కబ్జాదారులకు నోటీ సుల అందించి, త్వరగా స్థలాన్ని ఖాళీ చేయాలిన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పట్టణంలో పాత ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ప్రహరీ గోడకు ఆనుకుని ఉన్న సాధారణ వృత్తిదారుల దుకాణాలను ఖాళీ చేయిం చి, ఆ స్థలంలో మిగిలి ఉన్న కట్టడాలను నేటమట్టం చేశారు. మిగిలిన దుకాణాల యజమానులు కూడా వీలైనంత త్వరగా కబ్జా చేసిన స్థలాలను ఖాళీ చేయాల్సిందిగా గ్రామ పంచాయతీ అధికారి శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ చర్యలు ఏమేరకు ఫలిస్తాయో, ప్రభుత్వ స్థల ఆక్రమణదారులు ఏ మేరకు స్పందిస్తారో చూడాలి.

కబ్జా స్థలాలను ఖాళీ చేయిస్తాం..



భద్రాచలం పట్టణంలో కబ్జాకు గురైన పంచాయతీ స్థలాలను ఆధీనంలోకి తెచ్చుకోవడానికి అన్ని విధాల చర్యలు తీసుకు నేందుకు కార్యచరణ సిద్ధం చేస్తున్నాం. కబ్జా స్థలంలో దుకాణాలు నడుపుకుం టున్న వారికి నోటీసులు అందజేశాం. పంచాయతీ స్థలాన్ని ఖాళీ చేయకపోతే తామే స్వయంగా వచ్చి అన్నిటిని నేలమట్టం చేస్తామని హెచ్చరించాం.

– చెరుకుమల్ల శ్రీనివాస్, భద్రాచలం గ్రామ పంచాయతీ ఈఓ.

చర్యలు తప్పవు



పట్టణంలోని పాదాచారులు నడిచే ప్రదేశాన్ని కబ్జా చేసి ఆ స్థలంలో బోర్డుల పెట్టి,రోడ్డుకి అడ్డంగా ఇతర వాహనాలు వెళ్ల కుండా పార్కింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. దుకాణాల నిర్వాహకులు తగు చర్యలు తీసుకుని తమ దుకాణానికి వచ్చే వారి వాహనాలను రోడ్డు మీద పార్కింగ్ చేయకుం డా బాధ్యత తీసుకోవాలి. ట్రాఫిక్ నిబంధనలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం.

– మధుప్రసాద్, భద్రాచలం ట్రాఫిక్ ఎస్ఐ

ఉపకరణాలకు దివ్యాంగుల ఎంపిక


ఎంపిక చేస్తున్న అలింకో సిబ్బంది..

అశ్వారావుపేట: అశ్వారావుపేట మండలంలోని దివ్యాంగులను సహాయ ఉపకరణాలకు బుధ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిక చేశారు. చేశారు. ఆర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (అలింకో) సహకారంతో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. 82మంది దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు, ట్రైసై కిళ్లు, వినికిడి యంత్రాలు, అంధులకు చేతికర్రలు, కృత్రిమ అవయవాలు, చంక కర్రలకు ఎంపిక చేశారు. ఎంపిక చేయబడిన సహయ ఉపకరణాలు అలింకో నుంచి అందిన వెంటనే పంపిణీ చేస్తామని ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. కార్యక్రమంలో అలిం కో సిబ్బంది రష్మి, రంజాన్, శెట్టి, అభిషేక్, ఐసీడీ ఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి, సౌజన్య, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

గ్యారంటీల అమలుకు పోరాటాలు

దుమ్ముగూడెం: తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభు త్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రజా పోరాటాలు నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. బుధవారం లక్ష్మీనగరం, అచ్చితాపురంశాఖల మహాసభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. కాం గ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు కావస్తున్నప్పటికీ ప్రకటించిన ఆరు గ్యారంటీల అమలు చేయలేదని విమర్శించారు. వీటి అమలుకు పోరాడేందుకు సీపీఎం శ్రేణులు సిద్ధంగా ఉం డాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కారం పుల్లయ్య పార్టీ, జిల్లా కమిటీ సభ్యులు యల మంచి వంశీ, మర్మం చంద్రయ్య, మాజీ సర్పంచ్ సరియం రాజమ్మ, సరియం కోటేశ్వరరావు,గుడ్ల రామ్మోహన్ రెడ్డి, గట్టుపల్లి వెంకటేశ్వర్లు, మహ మ్మద్ బేగ్, గుడ్ల సాయి రెడ్డి, పూనెం శోభారాణి, పంపన శివరావు, సిద్ది నరసింహారావు, తెల్లం నాగే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

‘దళారులను ఆశ్రయిస్తేనే రుణాలు’

ములకలపల్లి: మండలపరిధిలోని పూసుగూడెం లోని ఓ బ్యాంకులో దళారులను ఆశ్రయిస్తేనే రుణాలు మంజూరు చేస్తున్నారని సీపీఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు ఆరోపించారు. ములకలపల్లిలో బుధవారం ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డారు. అర్హులైన లబ్ధిదారులకు రుణాల మం జూరీలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, దళారులను సంప్రదిస్తేనే లోను ఇస్తున్నారని ఆరోపించారు. బ్యాంకు ఇస్తున్న ప్రతీ రుణంపైనా రూ.30 వేలు ఇన్సూరెన్స్ చేయాలంటూ రుణం కోసం వచ్చిన ఖాతాదారులపై ఒత్తిడి చేస్తున్నారని ఈ సందర్భం గా వెల్లడించారు.

ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఊకంటి రవికుమార్, నిమ్మల మధు, శనగాని వినోద్. భాస్కర్, గడ్డం వెంకటేశ్వర్లు తదిత రులు పాల్గొన్నారు.

బతుకమ్మ సంబురాలు

మణుగూరుటౌన్: మణుగూరులోని రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. తహసీల్దార్ రాఘవరెడ్డి కార్యాలయ ప్రాంగణంలో లైట్లు, బతు కమ్మ పాటలతో పాటు 20 అడుగుల బతుకమ్మ ఏర్పాటు చేసి వేడుకలు ప్రారంభించరు. మండలం లోని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బతుకమ్మ ఆడారు. తల్లాడ నుంచి వచ్చిన కోలాట బృందం ఆటపాటలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల రాజకీయ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే

చంద్రుగొండ: మండలకేంద్రం చంద్రుగొండ, అయ్యన్నపాలెం గ్రామాల్లో బుధవారం రాత్రి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ బతుకమ్మలు ఆడారు. సుడి గాలి పర్యటన సాగించిన ఆయన మహిళలతో కలిసి బతుకమ్మల వద్ద కోలాటం ఆడి ఉత్సాహప రిచారు. బతుమ్మలాడుతున్న మహిళలకు నగదు రూపంలో బహుమతులు అందించారు. కార్యక్ర మంలో నాయకులు భోజ్యానాయక్, ఉప్పతల ఏడు కొండలు, కృష్ణారెడ్డి, గాదె శివప్రసాద్, మాజీ సర్పంచ్ రుక్మిణి, సంకా శంకర్, బొర్రా సురేష్, దారం గోవిందరెడ్డి, బడుగు శంకర్, బుంగా శ్రీను పాల్గొన్నారు.

పొంగులేటి సతీమణి..

దమ్మపేట: మండల పరిధిలోని ముష్టిబండ గ్రామ శివారులో ఉన్న శ్రీదుర్గ మల్లేశ్వరస్వామి ఆలయ సన్నిధిలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి మాధురి రెడ్డి పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ రావు గంగాధరరావు ప్రత్యేక ఆహ్వానం మేరకు పొంగులేటి సతీమణి, స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దంపతులు మంగళ వారం రాత్రి బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ముందుగా ఆలయంలో దుర్గమల్లేశ్వరుని దర్శించు కుని, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మాధురి రెడ్డి మహిళలతో కలసి బతుకమ్మ వేడుక ల్లో పాల్గొనగా, ఎమ్మెల్యే జారే కోలాటం ఆడారు.


మణుగూరుటౌన్: తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో బతుకమ్మ సంబురాలు


దమ్మపేట: దుర్గమల్లేశ్వరుడి ఆలయంలో కోలాటం ఆడుతున్న ఎమ్మెల్యే జారే

పంచాయతీలో డీఎల్పీఓ తనిఖీ


కరకగూడెం: జీపీ కార్యదర్శితో మాట్లాడుతున్న డీఎల్పీఓ సుధీర్ కుమార్

కరకగూడెం: మండలంలోని వట్టంవారి గుంపు గ్రామ పంచాయతీని భద్రాచలం డీఎల్పీఓ సుధీర్ కుమార్ బుధవారం సందర్శించారు. పలు రికార్డు లను పరిశీలించారు. గ్రామంలోని నర్సరీ, పల్లె ప్రకృతివనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డు, కొత్తగా వేసిన సీసీరోడ్లు, పారిశుద్ధ్యం పనులను పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడుతూ.. గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలని, ఎక్కడ పడితే అక్కడ చెత్తవేయకూడదని సూచించారు. పం చాయతీ సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరారు. ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కుమార్, పంచాయతీ కార్యదర్శి రవి కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాన్షీరాంకు ఘన నివాళి

గుండాల: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ అంబేద్కర్ సెంటర్‌లో మాన్య శ్రీ కాన్షీరాం వర్ధంతి కార్యక్రమాలను డీఎస్పీ, బీఎస్పీ సంఘాల ఆధ్వ ర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భం గా ఆదివాసీ సంక్షేమ పరిషత్ నాయకులు చం ద్రయ్య దొర, సామ్రాట్ సంజీవన్ మాట్లాడుతూ.. బాధితులను పాలకులు చేయాలనే కాన్షీరాం లక్ష్యాన్ని గుర్తు చేశారు. బహుజనులు హక్కుల కోసం అడుక్కోవద్దని, రాజకీయ యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ నాయకులు గడ్డం లాలయ్య, ఎస్.కె ఆజాద్, జగన్, బీఎస్పీ నాయకులు ఎనగంటి సంపత్, ఎనగంటి అనిల్, ఆదివాసీ నాయకులు, అంబేడ్కర్ అభిమా నులు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు ఇవ్వాలి


ఆర్‌ఎంకు వినతిపత్రం అందిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

గుండాల: ఎస్‌బీఐ బ్యాంకు ద్వారా పంట రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలని ఏఐకేఎంఎస్ ఆధ్వ ర్యంలో ఆ బ్యాంక్ రీజినల్ మేనేజర్ సత్యనారాయ ణకు బుధవారం వినతిపత్రం అందించారు . ఈ సందర్భంగా ఆ సంఘం మండల నాయకులు గడ్డంలాలయ్య, ఈసం కృష్ణ మాట్లాడుతూ.. గుం డాల ఎస్‌బీఐ బ్యాంకులో 400 దరఖాస్తులకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. ధర్నాకు స్పం దించిన ఆర్‌ఎం కొత్త రుణాలు మంజూరుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎం ఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

అశ్వారావుపేటరూరల్: మండలంలోని వినాయకపురం, నారాయణపురం, గంగారం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో నేడు (గురువారం) విద్యుత్ సరఫరాలో అంత రాయం కలుగనున్నట్లు స్థానిక ట్రాన్స్‌కో ఏఈఈ సంతోష్ తెలిపారు. వినాయకపురం ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఆయా గ్రామాలకు ఉదయం 8గంటల నుంచి మధ్యా హ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.

ఎంబీబీఎస్ విద్యార్థినికి సన్మానం

గుండాల: ఎంబీబీఎస్‌లో సీటు సాధించిన మండల కేంద్రానికి చెందిన వజ్జ వీర కుమా రిని ఆమె బంధువులు, కుటుంబ సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాల ల్లోనే విద్యనభ్యసించిన వీర కుమారి ఎం బీబీఎస్ సీటు సాధించడం తమకు గర్వకార ణంగా ఉందన్నారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని వారు కోరారు. అనం తరం రూ.20 వేలు ఆర్థిక సాయం అందిం చారు. ఈ కార్యక్రమంలో ఈసం బుచ్చి రాములు బోడెమ్మ, కోరం నాగేశ్వరరావు, పద్మ, ఈసం మల్లేష్, బాయమ్మ, మాడే నాగే శ్వరరావు, రమాదేవి, ఈసం శ్రీనివాస్, అమ రావతి, కాంతారావు, కవిత తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ అసిస్టెంట్‌గా లావణ్య



అశ్వారావుపేట: అశ్వారావుపేటకు చెందిన మాలోతు లావణ్య ఖమ్మం జిల్లాలో స్కూల్ అసి స్టెంట్(గణితం) ఉద్యోగానికి ఎంపికైం ది. గత జులై నెలలో జరిగిన డీఎస్సీ పరీక్షలో 29వ ర్యాంక్‌తో క్యాటగిరీ 2వ ర్యాంక్ సాధించినట్లు ఆమె తెలిపారు. 2018లో జరిగిన గురుకుల ఉపాధ్యాయ పరీక్షలో టీజీటీ, పీజీటీ ఒకే సారి సాధించి అశ్వా రావుపేట బీసీ బాలికల గురుకుల పాఠశాలలో మాథమెటిక్స్ ఉపాధ్యాయురాలిగా ప్రస్తుతం పని చేస్తున్నారు. భర్త సహకారంతో ఈ విజయాలు సాధించినట్లు ఆమె తెలిపారు.

అచ్చయ్యకు నియామకపత్రం..


చంద్రుగొండ: నియామకపు పత్రం అందుకుంటున్న అచ్చయ్య

చంద్రుగొండ: అన్నపురెడ్డిపల్లికి చెందిన కళ్లోజి అచ్చయ్య ఉపా ధ్యాయుడిగా నియామకపు పత్రం అందుకు న్నాడు. డీఎస్సీ లో స్కూల్ అసి స్టెంట్(సోషల్) గా అచ్చయ్య ఉత్తీర్ణుడైన విషయం విధితమే. హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియంలో బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా డీఎస్సీ అభ్యర్థులకు ఉపాధ్యాయ ఉద్యోగులుగా నియామకపు పత్రాలు అందించిన విషయం విదితమే. కాగా, అచ్చయ్య అన్నపురెడ్డిపల్లి సాక్షి రిపోర్టర్‌గా ఏడేళ్లుగా పనిచేస్తున్నాడు.

ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలి

గుండాల: గిరిజన నిరుద్యోగుల కోసం ఐటీడీఏ ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీ నిర్వహించాలని ప్రగతిశీల యువజన సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్సిక రవి, అధ్యక్షుడు చింత నరసింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం జిల్లా కమిటీ సమావేశా న్ని బుధవారం ఆళ్లపల్లి మండల కేంద్రంలో నిర్వ హించారు. సమావేశం వారు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో గిరిజనుల కోసం ప్రత్యేక డీఎస్సీ నిర్వహించారని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఏర్పాటు చేయాలని కోరారు. లేదంటే తమ సంఘం ఆధ్వ ర్యంలో రాష్ట్రంలోని ఐటీడీఏ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మోతిలాల్, ఉపాధ్యక్షుడు ముసలి సతీష్, సభ్యులు తరచాంద్, ఎనగంటి లాజర్, తాటి రమేష్, మోకాళ్ల శేఖర్, పూణెంస మ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పినపాక తహసీల్దార్‌గా నరేష్




పినపాక: మండల నూతన తహసీల్దార్‌గా అద్దంకి నరేష్ బుధ వారం తహసీల్‌లో బాధ్యతలు స్వీకరిం చారు. ఇటీవల సాధార ణ బదిలీల్లో భాగంగా భద్రాచలం ఐటీడీఏ ఏపీఓగా పనిచేస్తున్న నరేష్‌ను పినపాక తహసీల్దార్‌గా నియమించారు. ప్రస్తుత తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న సూర్య నారాయణను అవినీతి ఆరోపణల నేపథ్యంలో గతంలో కలెక్టర్ సస్పెండ్ చేసిన విషయం విధితమే.

సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు


మణుగూరుటౌన్: దీపాలంకరణ వద్ద భక్తులు..


భద్రాచలంటౌన్: చిన్నారికి అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకుడు


దమ్మపేట: సరస్వతీ దేవి రూపంలో అమ్మవారు

అశ్వారావుపేటరూరల్: దేవీ శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా బుధవారం భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మండలంలోని కొత్త మామిళ్లవారిగూడెం గ్రామంలో అమ్మవారు సర స్వతి దేవి అవతారంలో దర్శనం ఇవ్వగా, భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అలాగే చిన్నారు లచే సామూహిక సరస్వతి పూజలు చేసి, అక్ష రాభ్యాసం చేయించారు. అదే విధంగా నారంవారి గూడెం(శ్రీరంగాపురం) వద్దగల శ్రీ విజయదుర్గా భవాని ఆలయంలో అమ్మవారు లలితా త్రిపుర సందురి దేవి అలంకరణలో దర్శనం ఇవ్వగా, మహిళలు సామూహిక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు.

మణుగూరుటౌన్: మున్సిపాలిటీ పరిధిలోని సుందర య్యనగర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సరస్వతి దేవిగా అమ్మవారు దర్శనమివ్వగా.. ఆకృ తిలో సహస్ర దీపాలంకరణ చేసి భజనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తు లకు తీర్థప్రసాదాలు అందజేశారు.

దమ్మపేట: మండల పరిధిలో ఏర్పాటు చేసిన మం డపాల్లో అమ్మవారు బుధవారం సరస్వతి దేవి రూపంలో దర్శనమిచ్చారు. అమ్మవారిని పట్టు వస్త్రాలు, పూలతో ఘనంగా అలంకరించి, పిండి వంటలను నైవేథ్యాలుగా సమర్పించారు. చిన్న పిల్లలకు సరస్వతి దేవి సమక్షంలో అక్షరాభ్యాసం చేయించారు.

భద్రాచలంటౌన్: భద్రాచలం పట్టణం కూనవరం రోడ్డులోని సరస్వతి శిశు మందిర్ పాఠశాల ఆవర ణలో ఏర్పాటు చేసిన మండపంలో నిర్వహిస్తున్న శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సల్లో భాగంగా బుధ వారం అమ్మవారిని సరస్వతి అలంకరణలో భక్తు లకు దర్శనమిచింది. ఈ సందర్భంగా అర్చకులు తల్లిదండ్రులతో తమ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గీతా మాతాజీ తదితరులు పాల్గొన్నారు.

ములకలపల్లి: మండలవ్యాప్తంగా దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా సాగుతు న్నాయి. మండలకేంద్రంలోని ఉమాపృథ్వీ రామ లింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన దుర్గా మాతకు ఆలయ అర్చకులు విస్సావజ్ఝల సురేశ్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. బుధవారం అమ్మవారు సరస్వతీదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

కరకగూడెం: దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండల పరిధిలోని రాళ్లవాగు శ్రీ పెద్దమ్మ తల్లి దేవస్థానం వద్ద అమ్మవారు శ్రీసర స్వతీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.

ఆలయ ప్రధాన అర్చకులు ఉల్లి నరసిం హాచార్యులు పూజా కార్యక్రమాలు చేపట్టారు. మం డల కేంద్రంలోని రామాలయం వద్ద పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.